# ఒక పేద విధవరాలు తనకు కలిగినదంతా ప్రభువుకు సమర్పించింది

**ప్రార్థన :** "తండ్రీ దయచేసి పిల్లలు సంతోషంగా ఇతరులకు ఇచ్చుటలో ప్రోత్సహించబడుటకు ఈ అధ్యయన భాగం ఉపయోగపడునట్లు సహాయం చేయండి"



**క్రింద ఇవ్వబడిన పిల్లల కార్యక్రమాల నుండి ఏదైనా ఎన్నుకోండి.**

**లూకా 21:1–4**లోని పేద విధవరాలి కథను చెప్పండి లేదా చదవండి. కథ చెప్పే ముందు పిల్లలను జాగ్రత్తగా వినమనండి ఏ విధంగా ఇస్తే దేవునికి ఇష్టం కలుగుతుందో కనుక్కోమనండి. కథ చెప్పిన తర్వాత ఈ క్రింది ప్రశ్నలడగండి.

- పేద విధవరాలు కానుకగా ఏమి వేసింది?
- తాను బ్రతుకవల్సిన దానిలో నుండి ఆ విధవరాలు ఎంత ఇచ్చింది?
- ఆ విధవరాలి కానుకను ఉద్దేశించి యేసు ఏమి చెప్పాడు?
- ధనికులు దేవునికి ఇవ్వడంలో ఎంతగా త్యాగం చేస్తున్నారు?
- దేవుని దృష్టిలో ఎవరు ఎక్కువగా ఇచ్చారు. ఆ విధవరాలా? లేక ధనికులా?

రెండు రోమా నాణెముల **పటములు గీయండి.** లేక నాణెములు కలిగిన ఒక పెట్టెనుగానీ, విధవరాలును గానీ లేక ధనికులనుగానీ చిత్రించడానికి ప్రయత్నం చేయండి. పెద్ద పిల్లలు ఈ పనులు చేయడంలో చిన్న పిల్లలకు సహాయం చేయాలి.



- దేవునికి ఎలా ఇవ్వాలో ఈ పటం సూచిస్తుందని వివరించండి.
- గీసిన పటం చూస్తూ పిల్లలు కూడా గీయాలి లేదా వారికి తోచిన పటం గీయమనండి.
- ఇవ్వడం స్వేచ్ఛతోను, సంతోషంతోను మరియు దాతృత్వంతోను హృదయ పూర్వకంగా ఉండాలి, అంటే పేద విధవరాలు ఎలా ఇచ్చిందో అలా. ఏదో మనం ఇవ్వాలి కాబట్టి అని బలవంతంగా ఇవ్వకూడదు.
- తరువాత ఆరాధన సమయంలో పిల్లలు తాము గీసిన పటాలను పెద్దలకు వివరించాలి.

దాతృత్వంతో ఇచ్చిన గిబియా వాడైన వృద్ధుని కథను చెప్పండి లేదా **న్యాయా. 19:14–21** వరకు చదివి వినిపించండి.

**న్యాయాధిపతులు 19:14–21**లోని దాతృత్వం కలిగిన వృద్ధుని కథను నాటికగా ప్రదర్శించండి.

- **పెద్ద పిల్లలు లేదా పెద్దవారు** క్రింది పాత్రలు ధరించాలి.

  **కథకుడు :** కథకుడు కథను చదివి పిల్లలు ఏంచేయాలో ఏంచెప్పాలో నేర్పించాలి.

  **లేవీయుడు**

  **వృద్ధుడు**

- **చిన్న పిల్లలు లేదా పెద్దవారు** క్రింది పాత్రలు ధరించాలి.

  **సేవకుడు**

  **సేవకురాలు**

  **గాడిదలు** (చేతులు, కాళ్ళపైన గాడిదలా నడవాలి)

  **గిబియోను వాసియుడు**

**కథకుడు :** తన సేవకుడు మరియు సేవకురాలితో ఇశ్రాయేలు ప్రాంతంగుండా ప్రయాణించిన ఒక లేవీయుని కథ ఇది. న్యాయాధిపతులు 19:14–21 నుండి ఈ కథను చదవాలి.

**సేవకుడు :** "అయ్యా! ప్రొద్దుగుంకింది మనమింకా ముందుకు ప్రయాణించలేం"

**సేవకురాలు :** "ఈ పట్టణంలో ప్రవేశించి నిద్రించడానికి స్థలం వెదుకుదాం" (అటు ఇటు చూస్తూ ఒక ఇంటి తలుపును తట్టినట్టు నటించాలి)

**గిబియోను వాసియుడు :** "మీకేం కావాలి?"

**లేవీయుడు :** "దయచేసి ఈ రాత్రి నిద్రించడానికి స్థలం ఇవ్వండి మేము చాలా దూరం నుండి ప్రయాణంచేసి వచ్చాం.ప్రతిగా మీకు డబ్బు చెల్లిస్తాం."

**గిబియావాసి :** ప్రయాణికులు నా ఇంట్లో ఉండడం నాకు ఇష్టం లేదు. పోయి పట్టణంలోని రహదారిపై నిద్రించండి.

**కథకుడు :** వారు చాలా మందిని నిద్రించడానికి స్థలం అడిగారు కాని ఎవ్వరూ ఒప్పుకోలేదు.

**లేవీయుడు :** "రండి! ఈ రాత్రికి మనం రహదారిలోనే నిద్రించాలి, చుట్టూ గమనించండి ఇది ప్రమాదకరమైన ప్రదేశం" (కొంత దూరం నడచి కూర్చుంటారు)

**వృద్ధుడు :** "సమాధానం కలుగును గాక! ఎక్కడికి వెళ్తున్నారు? ఇక్కడి ప్రదేశం ప్రమాదకరమైంది"

**లేవీయుడు :** "మేము ఎఫ్రాయిముకు వెళ్తున్నాము. ఎవ్వరూ మమ్మిల్ని ఇంట్లోకి రానివ్వడంలేదు. మా దగ్గర మాకు మరియు గాడిదలకు సరిపోయే ఆహారము నీరు ఉన్నాయి"

**వృద్ధుడు :** "మీకు అవసరమైనవి నేనిస్తాను, బహిరంగ ప్రదేశంలో నిద్రించకండి. నా గృహంలోకి వచ్చి భోజనం చేయండి. గాడిదలకు కొంత ధాన్యం ఇస్తాను"

**గాడిదలు :** అరుస్తాయి (నడిచివెళ్ళాలి)

**కథకుడు :** "వృద్ధుడు గాడిదలకు ఆహారంవేసి, ఆ ప్రయాణికులకు కాళ్ళు కడిగి వారికి ఆహారాన్ని వడ్డించాడు"

ప్రదర్శనలో సహాయం చేసిన వారందరికి వందనాలు చెప్పండి.మరియు నాటిక చూసిన వారందరికి వందనాలు తెల్పండి.

ఆరాధనలో పిల్లలు పాల్గొనేటట్లు సంఘ నాయకునితో సంప్రదించి ఏర్పాట్లు చేయండి.

- వృద్ధునికి సంబంధించిన ఈ నాటికను పెద్దలకై ప్రదర్శింపజేయండి.
- నాటికలో ఇవ్వడం గూర్చి మంచి ఉదాహరణ లేమి చూశారో పెద్దలను అడగండి.
- ఎవరైనా ఒక పిల్లాడిచే పేద విధవరాలి కథను చెప్పించి మొదటి పేజిలోని ప్రశ్నలను అడగమనండి.

  **కవిత :** కీర్తనలు 50:1,9,10,12 మరియు 23 వచనాలను పిల్లలచే కంఠస్థం చేయించండి.

నాటికలో ఇవ్వడం గూర్చి చూసిన మంచి ఉదాహరణలు చెప్పమని పిల్లల నడగండి.

ఈ జవాబు వారిచే చెప్పించండి (జవాబు : అపరిచితులకు కూడ ఆ వృద్ధుడు దాతృత్వంతో ఇచ్చాడు).

పెద్ద పిల్లలు ఇతరులకు ఇవ్వడం గూర్చి పద్యాలు, పాటలు లేదా ఒక చిన్న కథను వ్రాయవచ్చు.

**కంఠస్థం చేయండి - లూకా 6:38.**

**ప్రార్థన :** "ప్రభువా, ఈ ప్రపంచంలోని సమస్తం నీకు చెందింది, నీవు మాకు ఎంతో ఇచ్చావు. మేము వందనస్థులం. పేద విధవరాలు ఇచ్చినట్టు మేము కూడ కృతజ్ఞతతో హృదయపూర్వకంగా, సంతోషంగా ఇచ్చునట్లు మాకు సహాయం చేయి".

Copyright © 2004 by Paul-Timothy. May be freely copied. Download from www.Paul-Timothy.net